

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP


TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 132 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 7 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00




## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

2 లో

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

- అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2 లో

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం

# 2 నిముషాల పని

- మిగతా 2లో పేజీలో

- రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తున్న వైకాపా
- డీఎస్సీపై కావాలనే నానా యాగీ చేస్తున్నారు
- పొగాకు రైతుల వద్దకు వెళ్లి హంగామా చేశారు
- రైతన్నల పొలాలను ధ్వంసం చేసి..వారిని క్షోభ పెట్టారు
- జగన్ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలి
- కేబినేట్‌లో మంత్రులతో సిఎం చంద్రబాబు



అమరావతి,**ఐఎన్‌బిటైమ్స్**

జగన్ అండ్ కో చేస్తున్న అరాచకాలను కంట్రోల్ చేయడానికి తనకు రెండు నిమిషాలు చాలని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. కానీ రాజకీయ ముసుగులో వారు నేరాలు చేస్తున్నారని ఆగ్రహించారు. డీఎస్సీపై చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా అందరూ గమని స్తున్నారని తెలిపారు. అన్ని విషయాలు డీఎస్సీపై మనం ప్రజలకు వివరించా మని అన్నారు. వైసీపీ నేతలు కోర్టులతో కూడా చీవాట్లు పడ్డారని విమర్శిం చారు. చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన గురువారం రాష్ట్ర సచివాల యంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. మూడున్నర గంటల పాటు ఆయా అంశాలపై ముఖ్యమంత్రి చర్చిం చారు. స్థానిక ఎన్నికలకు మంత్రులు, కూటమి నేతలు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కోర్టుల చీవాట్లు పెట్టినా వైసీపీ నేతలు యాగీ చేస్తున్నారని ఆగ్రహి చారు. డీఎస్సీపై వైసీపీ నేతలు ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ నేతలకు అసలు రిజర్వేషన్ల గురించి తెలియదని విమ ర్శిం చారు. డీఎస్సీలో హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్లపై.. అందరికీ తెలపాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆదేశించారు.

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న దేవరపల్లిలో పర్యటన సంద ర్భంగా రైతన్నల పొలాలను గొడ్డలి పార్టీ శ్రేణులు నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్టగొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్ర పటాలు పగలకొట్టడం ఆక్షేపణీయమని అన్నారు.

## జగన్ అరాచకాలతో జనం బెంబేలు

- పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య
- గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం
- రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు
- ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ
- మీడియా సమావేశంలో మండిపడ్డ హోంమంత్రి అనిత



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారమర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడి యాకు ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. జగన్ పర్యటనల్లో సృష్టించిన అరాచకాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... తన రాజకీయం కోసం పేదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పో యారని వెల్లడించారు. పరామర్శల పేరు తో విధ్వంసం, అరాచకం సృష్టిస్తు న్నారని ధ్వజమెత్తారు. జగన్ బూటకపు పరామర్శలు

మిగతా 2లో



## వైఎస్ జగన్ భద్రతను గాలికొదిలేస్తున్న కూటమి సర్కార్

- అక్రమాల పుట్టగా డీఎస్పీ , క్షీణించిన శాంతిభద్రతలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వైఎస్సార్సీపీ ఎంపీల ఫిర్యాదు

2లో

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు

- దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024ల ఉపసంహరణ
- యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం
- రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు
- కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి, **ధర్మవ్యూహం**

పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహ రించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్ప నకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీ కరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

- మిగతా 2లో పేజీలో

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు



- ముఖ్యమంత్రి ఆదేశాలతో
- పాఠశాలను సందర్శించిన కలెక్టర్
- ఉపాధ్యాయినితో మాట్లాడిన సీఎం ప్రిన్సిపల్సెక్రటరీశ్రీధర్
- పాఠశాలలో గదుల నిర్మాణానికి రూ.25లక్షలు విడుదల

మిగతా 2లో

## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

హైదరాబాద్,ఆగస్ట్6: తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి.

కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి

. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం




న్యూఢిల్లీ,ఆగస్ట్6

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు

హైదరాబాద్,ఆగస్ట్6

గోపాలపురం ప్రాథమిక పాఠశాలలోగదుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25లక్షలు మంజూరు చేసింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంగోపాలపురం ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలోగదులు శిథిలమైన తీరుపై పత్రికలో ప్రచురితమైన కథనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే పాఠశాలను సందర్శించి, వసతులకల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ దివాకరంను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రిన్సిపల్సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఉపాధ్యాయిని ఇందిరతో మాట్లాడారు. పాఠశాలలోపరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆదేశాలతోకలెక్టర్ దివాకర గురువారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల అభివృద్ధిపై చొరవ చూపిన ఉపాధ్యాయిని నిమ్మతోట ఇందిరను అభినందించారు. పాఠశాలలో గదుల నిర్మాణానికి రూ.25లక్షలు విడుదల చేస్తున్నట్లు ఆమెకు తెలియజేశారు. ఆ వెంటనే నిధులు మంజూరు చేశారు.

## వైఎస్ జగన్ భద్రతను గాలికొదిలేస్తున్న కూటమి సర్కార్

న్యూఢిల్లీ, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్జి కి భద్రతను కల్పించడంలో రాష్ట్రంలో కూటమి సర్కార్ పదే పదే విఫలమవుతోందని పార్టీ ఎంపీలు గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ అక్రమాల పుట్టగా నిర్ధారణ అయినా చర్యలు తీసుకోవడం లేదని, అలాగే శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని అమిత్ దృష్టికి వారు తీసుకెళ్లారు. ఈ మూడు అంశాలపై తక్షణం జోక్యం చేసుకోవాలని హోంమంత్రి అమిత్ షాను వైఎస్సార్సీపీ ఎంపీలు కోరారు. కేంద్రానికి పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తగినంత భద్రత కల్పించడంలో విఫలమవడంపై పార్టీ ఎంపీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న జగన్ మోహన్ రెడ్డి దేవరపల్లి పర్యటన సందర్భంగా లక్షలాది మంది ప్రజలు గుమిగూడినప్పటికీ, పోలీసుల మోహరింపు చాలా తక్కువగా ఉందని, ఇది తీవ్రమైన భద్రతా ముప్పును కలిగిస్తోందని వారు హోంమంత్రికి తెలిపారు.

దీనిపై స్పందించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాను దుర్వినియోగం చేశారని వైఎస్సార్సీపీ ఎంపీలు ప్రస్తావించారు. అవినీతి, అవకత ˇవకల కారణంగా అర్హులైన అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోతున్నారని, దీనివల్ల నిరుద్యోగ యువత, విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

పాదచారుల భద్రత పాలసీ–2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపున కు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్‌అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ–టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు హక్కులను క్రమబద్ధీ కరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం–2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి–ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ–డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ–2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు.

ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణకై కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## జగన్ అండ్ కోని కంట్రోల్ చేయడం 2 నిముషాల పని

(మొదటి పేజి (తరువాయి)

పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసిపరామర్శ ముసుగు తగిలించుకున్నారని ఆగ్రహించారు. అనేకమంది రైతులు తనకు మెసేజ్‌లు పంపారని తెలిపారు. తమ పంట దెబ్బతిందని అన్నదాతలు తనకు వివరించారని అన్నారు. చివరకు జగన్ పరామర్శలు అంటే జనం భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఈ నెలాఖరుకు వెలుగొండ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రకాశం జిల్లా ప్రజలకు తాగునీటి కోసం నీళ్లు ఇస్తామని వెల్లడించారు. ఎల్‌నినో గురించి మంత్రులు ప్రజలకు తెలపాలని సూచించారు. ఇంత వర్షాభావం ఉన్న కూడా మంచినీటికి కూడా మనం నీళ్లు ఇస్తున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభం సందర్భంగా తొలిసారి థింసా గిరిజన నృత్యానికి గిన్నిస్ రికార్డు వచ్చిందని ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర ప్రజల్లో ఓ సెంటిమెంట్‌ను తీసుకువచ్చిందని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అక్కడ ల్యాండింగ్ కూడా సముద్రం మీద నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేశామని వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత భారత్ ఈ రెండు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంత్రుల ప్రసంగాల్లో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. క్వాంటం వ్యాలీ జనవరిలో ప్రారంభమవు తుందని ప్రకటించారు. 'దిశా' అనేది అసలు చట్టం రూపం నోచుకోలేదని సీఎం తెలిపారు. అయినా 'దిశా' పోలీస్ స్టేషన్లు, వాహనాలని చెప్పి హడావుడి చేశారని దుయ్యబట్టారు. 'దిశా' చట్టం అని పంపితే కేంద్రప్రభుత్వం తిరస్కరించి వెనక్కు పంపిందని ప్రస్తావించారు.






రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవు తున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లుగా మందు తాగించి ప్రజలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. గంజాయి బ్యాచ్‌ను జెన్ జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్దిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను మంత్రులే తీసుకోవాలని ఆదేశించారు. ఆక్వా రైతులకు ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే తేడా లేకుండా రూ.1100కోట్లు విద్యుత్ రాయితీలు ఇచ్చామని ప్రస్తావించారు. ఆక్వా ఫీడ్ ఎక్స్‌పోర్ట్ 50శాతం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందని తెలిపారు. అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్‌లో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 ఏళ్లు పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఈ నెల 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్ రోడ్డులో సీఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## జగన్ అరాచకాలతో జనం బెంబేలు

(మొదటి పేజి (తరువాయి)

చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతు న్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్విప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్



చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారని ్ర÷ర్ అయ్యారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్‌లో అకస్మిక తనిఖీ

## కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ, ఆగస్టు 6: నందిగామ పట్టణంలోని శ్రీ మణికంఠ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా సందర్శించి ఎరువుల పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతున్నాయా, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాలపై స్వయంగా తనిఖీ నిర్వహించారు. దుకాణంలో రైతులకు అవసరమైన హెల్ప్‌లైన్ నంబర్లు, ఎరువుల ధరల పట్టికలు స్పష్టంగా ప్రదర్శించారా లేదా అని పరిశీలించారు. అలాగే ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతులు సంబంధిత పంట నమోదును పూర్తి చేసుకున్నారా అనే విషయాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఏపీఏఐఎంఎస్ (ఖ్రాఖా×మీా) యాప్ ద్వారా కేటాయించిన ఎరువుల వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతుకు ఉన్న సాగుభూమి విస్తీర్ణం, పంట నమోదు, అర్హత మేరకు యూరియా, డీఏపీ వంటి ఎరువుల కేటాయింపు, ఇప్పటికే పొందిన పరిమాణం, ఇంకా పొందాల్సిన నిల్వ తదితర వివరాలను యాప్‌లో పరిశీలిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. ఎవరూ ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకున్న ప్రతి రైతు తన అర్హత మేరకు ఎప్పుడైనా ఎరువులు పొందవచ్చని తెలిపారు. ప్రతి రైతుకు ప్రభుత్వం కేటాయించిన ఎరువుల కోటా ఆయా రైతులకే కేటాయింపుగా ఉంటుందని, ఒకేసారి తీసుకోవాల్సిన అవసరం లేదని, అవసరమైన సమయంలో తమ కోటా మేరకు ఎరువులు పొందవచ్చని వివరించారు. రైతులు అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల పంటలు, భూసారం, పర్యావరణం, అలాగే ఆహారాన్ని వినియోగించే ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని చెప్పారు. శాస్త్రీయ ప్రమాణాల ప్రకారం ఒక ఎకరాకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. పచ్చిరొట్ట పంటలు సాగు చేయడం ద్వారా భూసారం పెరిగి, రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూమి సారవంతంగా ఉండటంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. దేశవ్యా ప్తంగా ఏలినినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను నివారించడంతో పాటు లాభదాయకమైన వ్యవసాయం చేయవచ్చన్నారు. అనంతరం రాఘవాపురం గ్రామంలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంట పొలాలను జిల్లా కలెక్టర్ సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడారు. పంటల దిగుబడి, సాగు విధానాలు, మార్కెట్ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నారా అనే విషయంపై కూడా ఆరా తీశారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా పండించిన కూరగాయలు, ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు రుచికరంగా ఉండటంతో పాటు పోషక విలువలు కూడా అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రజలు రైతులు పండించిన సేంద్రియ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా ప్రతి ఏడాది



సేంద్రియ సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో ఎ.అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో శరత్ బాబు, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ కమిషనర్ గారు.. ఈ దుర్గంధం చూడండి..!



ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 06

హనుమకొండ బాల సముద్రం బస్టాండ్ సమీపంలోని కబేళ పరిసరాల్లో మురుగు నీరు నిలిచి దుర్గంధ భరితంగా మారింది. వడ్డెర బస్తీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, అడ్వకేట్ కాలనీలకు రాకపోకలతో ఈ మార్గంలో నిత్యం రద్దీగా ఉంటుంది. మూలమలుపు వద్ద నివాసాల ప్రజలు, షాప్ యాజమానులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దుర్గంధంతో పాటు దోమల బెడద అధికంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బల్దియా కమిషనర్ స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు, ప్రజలు కోరుతున్నారు.

# జయశంకర్ సేవలను స్మరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా.

- బల్దియా కమిషనర్
- టీజీ ఎన్ పి డీ సీ ఎల్- సీ ఎం డీ
- రిటైర్డ్ ఉద్యోగుల సంఘం




ఐ ఎన్ బి టైమ్స్ హనుమకొండ ఆగష్టు 06

వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తేజావత్ వెంకన్న జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలు చిరస్మరనీయమని పేర్కొన్నారు. అయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..., అదేవిధంగా టీజీ ఎన్ పి డీ సీ ఎల్ ప్రధాన కార్యాలయం లో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన ఆలోచనలు, పరిశోధనలు బలమైన పునాదిగా నిలిచాయని, మన వనరులతో మన అభివృద్ధి అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడని కొనియాడారు. ఉద్యోగులు సృజనాత్మక ఆలోచనలు సాంకేతిక ఆవిష్కరణలతో ముందుకు సాగాలన్నారు.., అదేక్రమమంలో టీజీ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ కార్యాలయం లో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు కుందూర్ గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పిండి కుమారస్వామి, నారాయణరావు, పెద్ది ఆంజనేయులు, నిరంజన్ రావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

## MLC డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్ట్ 6 :

కూటమి ప్రభుత్వంలో జరిగిన డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరగాలి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు. నందిగామ గాంధీ సెంటర్ లో డీఎస్సీ అక్రమాలపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలను ప్రారంభించిన మీాజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, కూటమి పాలనకు నిరసనగా దీక్ష శిబిరంలో కూర్చున్న విద్యార్థులు, యువకులకు పూలమాలలు వేసి నాలుగు రోజుల రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు ముందుగా వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చంద్రబాబు, నారా లోకేష్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగులను, యువకులను, విద్యార్థులను నిండా మోసం చేశారు నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, ఇవ్వకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నారుఅన్నారు.

డీఎస్సీ పేపర్ లీకేజ్ స్పోర్ట్స్ కూడా పేరిట చంద్రబాబు ప్రభుత్వం తమకు చేసిన అన్యాయం పై "జెన్ – జెడ్" ఆగ్రహావేశాలను రాష్ట్ర మొత్తం చూసింది. కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అదే బిజెపి కూటమిలో భాగస్వామిగా ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు.

ప్రతిభతో ఉద్యోగాలు సాధించాల్సిన యువతను రోడ్లెక్కిచ్చిన పాపం చంద్రబాబుదే టీచరు ఉద్యోగం కోసం రాత్రింబవళ్లు శ్రమించిన నిరుద్యోగ యువతకు న్యాయం చేయాల్సిన చంద్రబాబు ప్రభుత్వం, డీఎస్సీలో లీకులు అక్రమాలతో వారి భవిష్యత్తును కాలరాసింది అన్నారు. సాక్షాలు, ఆధారాలు కళ్ళ ఎదుటే కనిపిస్తున్న సీఎం చంద్రబాబు కానీ – విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కానీ ఇప్పటివరకు వాటి పై నోరు మెదపలేదు డైవర్షన్లతో వాటిని కప్పి పెట్టాలని చూస్తున్నారు. స్పోర్ట్స్ కోటా పేరిట రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు వారి వారి అనుచరులకు ఇతరులకు ఉద్యోగాలను అమ్ముకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం, యువత, విద్యార్థులు, నిరుద్యోగుల డిమాండ్లను సాధించే క్రమంలో వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తామన్నారు. ప్రభుత్వం మెడలు వంచుతామని తెలిపిన మీాజ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుఅన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా భుజించాలి

## కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఆగస్టు 6:

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా భుజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. సమతుల ఆహారం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని, విద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కూడా ఇది ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించి రుచి చూశారు. నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గురువారం ఆకస్మికంగా సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నారా అనే అంశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన తయారీ విధానం, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, వంట ప్రక్రియ, నిల్వల పరిస్థితి తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. కిచెన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఆహార నిల్వల రిజిస్టర్లు, స్టాక్ నిర్వహణ, విద్యార్థుల హాజరు నమోదులను కూడా తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రత్యేక శ్రద్ధతో పోషక విలువలు కలిగిన సమతుల ఆహార మెనూను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలోనే భుజించాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసం కూడా మెరుగుపడి చదువులో మంచి ప్రతిభ కనబరచడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా బాలికలు మధ్యాహ్న భోజనాన్ని నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పాఠశాలలోనే భుజించాలని కలెక్టర్ సూచించారు. పెరుగుతున్న వయస్సులో సరైన పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ఆధునిక వసతులను కల్పిస్తోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అర్హత కలిగిన, నైపుణ్యం గల ఉపాధ్యాయులను నియమించి బోధన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడేలా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపడుతోందన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో ఎ.అనిల్ కుమార్, తహసీల్దార్ నూతక్కి సురేష్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఎంఈఓ పద్మ, రెవెన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంగలకుంటలో జోరుగా "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచారం..

## ప్రజలను కలిసిన టీడీపీ నాయకులు



ఐ ఎన్ బి టైమ్స్ వెల్దుర్తి ప్రతినిధి ఆగష్టు 6: వెల్దుర్తి మండలం గంగలకుంట పంచాయతీ పరిధిలో "ఇంటింటికి తెలుగుదేశం" ప్రచార కార్యక్రమం గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్ రొండి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ పార్టీ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామ ప్రజలను ప్రత్యక్షంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ విధానాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, గ్రామ నాయకులు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

# పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఆగస్టు 6:
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా మైలవరం నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం రూ.22,88,06,349 ఆర్థిక సాయం మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు.
ఈ మేరకు ఆయన గురువారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. పేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి పూర్తి భరోసాగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య చికిత్సల అనంతరం రియంబర్స్‌మెంట్ చెక్కులు మరియు చికిత్సకు ముందుగానే ఆసుపత్రులకు నేరుగా చెల్లించే లెటర్ ఆఫ్ క్రెడిట్ (ూజ) రూపంలో రికార్డు స్థాయిలో నిధులు విడుదల అవుతున్నాయని పేర్కొన్నారు.తాజాగా విడుదలైన నిధుల్లో 47 సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కుల ద్వారా రూ.43,60,817లు, అలాగే 96 ఎల్ఓసీల ద్వారా రూ.1,89,65,413లు మంజూరయ్యాయని తెలిపారు. మొత్తం 143 మంది లబ్ధిదారులకు రూ.2,33,26,230 ఆర్థిక సాయం అందినట్లు వెల్లడించారు.మండలాల వారీగా విడుదలైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో మైలవరం మండలానికి అత్యధికంగా 17 చెక్కుల ద్వారా రూ.11,22,209లు, ఇబ్రహీంపట్నం మండలానికి 10 చెక్కుల ద్వారా రూ.8,54,264లు, జి.కొండూరు మండలానికి 9 చెక్కుల ద్వారా రూ.6,77,575లు, విజయవాడ రూరల్ మండలానికి 7 చెక్కుల ద్వారా రూ.14,86,337లు, రెడ్డిగూడెం మండలానికి 4 చెక్కుల ద్వారా రూ.2,20,432లు మంజూరైనట్లు వివరించారు.
పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు చికిత్సకు అడ్డంకిగా మారకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.
ప్రజలకు అవసరమైన సమయంలో తన కార్యాలయం ద్వారా సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో అనేక మంది నిరుపేదలు సకాలంలో వైద్య సేవలు పొందుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఫ్రాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు..!

## జంగమహేశ్వరపాడు ప్రచారంలో జూలకంటి..!



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ఆగస్టు 06 : రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం పరిధిలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు పడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. గురువారం మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు, కాకిరాల, మించాలపాడు గ్రామాల్లో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం,ప్రతి ఇంటికీ మీ జూలకంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేపట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగ బ్రహ్మయ్య, జానకిరామయ్య, మాగులూరి నారయ్య, సింగు నాగేశ్వరరావు, యాగంటి నరేష్, విజయ్, కంఠం బ్రహ్మయ్య, పాశం కొండ, ఆవులు జల్లయ్య, గుమ్మ ఆంజనేయులు, గుమ్మ వెంకటేశ్వర్లు, పాశం అంజి, ఆవుల కొండ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ప్రొఫెసర్ జయశంకర్: బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్‌పల్లి ప్రతినిధి ఆగస్టు 6తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో పోరాడిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, ప్రజల్లో ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ ని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసి, గ్రామం నుంచి నగరం వరకు ప్రతి తెలంగాణవాసి హృదయంలో ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చివరి శ్వాస వరకు అవిశ్రాంతంగా శ్రమించిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న సమానత్వ తెలంగాణను నిర్మించడం, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని బండి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశాల్, సంతోష్, గోవింద్, బాలరాజు, నర్సింగరావు, ప్రభాకర్, సలీం, లక్ష్మీనారాయణ, యాదగిరి, ప్రకాష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్

## అవయవాలను దానం చేసిన కుటుంబ సభ్యులు

మెదక్,ఆగస్ట్6 రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ కావడంతో అతని అవయవాలు మరో నలుగురికి ప్రాణాధారంగా మారాయి. పెద్ద శంకరంపేటకు చెందిన తోట రవీందర్ మండల పరిధిలోని మల్కాపూర్‌లో ఆర్ఎంపీగా విధులు నిర్వహిస్తూ అందరి మన్నలను పొందాడు. ఈ నెల రెండవ తేదీన ఆదివారం పెద్ద శంకరంపేట పట్టణ శివారులో తోట రవీందర్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. గురుపాదుగుట్ట వద్ద అతడు నడుపుతున్న బైకును ఎదురుగా వస్తున్న బైకు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. అయితే, అతనికి బ్రెయిన్ డెడ్ కావడంతో బతికే అవకాశం లేదని, అతని అవయవాలు దానం చేస్తే మరికొందరికి నూతన జీవితం లభిస్తుందని జీవన్‌దాన్ ఆర్గాన్ డొనేషన్ నిపుణులు, వైద్యులు అతడి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వివరించారు. వైద్యుల సూచన మేరకు.. తన కుమారుడు భౌతిక రూపంలో లేకపోయినా మరో రూపంలో జీవించి ఉంటాడని ఆశతో అతడి కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకరించారు. వైద్య నిపుణులైన బృందం అతని గుండె, కాలేయం, కిడ్నీలు, నేత్రాలను సేకరించారు. అనంతరం రవీందర్ భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పెద్ద శంకరంపేటలో గురువారం అతడి అంత్యక్రియలు నిర్వహించారు.

రవీందర్ భౌతిక కాయానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రవీందర్ భౌతికకాయాన్ని చూడడానికి పెద్ద శంకరంపేట పట్టణంతోపాటు మల్కాపూర్‌తోపాటు ఇతర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, బంధువులు తరలివచ్చారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయానికి 38,500 చెక్కు మంజూరు..

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 6
ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగ తెలంగాణ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, టి పి సి సి ఉపాధ్యక్షులు , కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ మూసాపేట్ గాంధీ బొమ్మ సమీపంలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని సప్పిడి భాస్కర్ మరియు సప్పిడి వినీత్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఆషాఢ బోనాల పండుగ మన ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే మహోన్నత ఉత్సవమని అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలంతా ఐకమత్యంతో, భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని ప్రజా ప్రభుత్వం తరపున శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.38,500 ఆర్థిక సహాయంగా చెక్కు మంజూరైనందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పటోళ్ల నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు, డివిజన్ అధ్యక్షులు తూము సంతోష్ కుమార్, మహిళా అధ్యక్షురాలు జోజమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, బాల్ రాజ్, జయమ్మ, పుష్పా మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

**- కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు**
**-జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్**

హైదరాబాద్,ఆగస్ట్6
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్థ లేకుండా, సమాంతరంగా పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహించుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడుంటడు. దేహి దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.